విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



బుధవారం 02, అక్టోబరు -2024 4 పేజీలు

లడ్డూపై రాజకీయాలు మానేసి పాలన మీద దృష్టి పెట్టండి : సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : తిరుమల లడ్డు వ్యవహారం పై.సుప్రీంకోర్టురాష్ట్రప్రభుత్వాన్ని అడిగిన ప్రశ్నలు చాలా సహేతుకమైనవి, మనం ఆలోచించ దగినవి. పై ప్రశ్నలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైనటువంటి న్యాయవాది దగ్గర సమాదానాలు లేవు. సుప్రీంకోర్టు అడిగినప్రశ్నలను నేనుఇక్కడ ప్రస్తావిం చదలచు కోలేదు.కానీ, సదరు ప్రశ్నలతో చంద్రబాబు నాయుడు సెల్ఫ్ గోల్ వేసుకున్నాడని," ఏరక్కుపోయి ఇరుక్కున్నాడని" ఎవరికైనాఇట్టేఅర్థమవు తుంది. అందుకే ఇప్పుడుదొంగకు తేలు కుట్టినట్లుగా ఉన్నాడనిభక్తులు ప్రజలు అనుకుంటున్నారు.ఇక డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విషయాని కొస్తే,ఆయనను చూస్తే ఒక సామెత గుర్తొస్తుంది. " చంద్రబాబు పవన్మన దొడ్డిలో దున్నపోతు ఈనింది అంటే, నేను ఘాట్లో కట్టేస్తాను"అనే రకం.ఆధారాలు లేకుండా చంద్రబాబు చేసిన లడ్డులో నేతి కల్తీ విషయం పై మీడియా లో సినీ పక్కీలోగావుకేకలేస్తూ, "హిందువులను రెచ్చగొట్టే విధంగా మీరు వీధుల్లోకి రారా? మీరు రాకపోతే మేము ఏమి చేయగలము అంటూ చేసిన ప్రకటన లు,వేసిన చిందులు "కరెక్టు కాదు అనే విషయం సుప్రీం కోర్టు ప్రశ్న లతో తేలిపోయింది. ఇక ఆయన చేస్తున్న ప్రాయశ్చిత దీక్ష సియం, డిప్యూటీ సి యం లుపైచేసిన తప్పుడు, తొందరపాటు,ఆధారరహితప్రకటనలు చేసినందుకుఅని ,భక్తులు, ప్రజలుఅర్థంచేసుకోవాలి.ఇకనైనా మీరులడ్డు పై రాజకీయాలు మానేసిపాలనమీదదృష్టిపెడితే హర్షి స్తామని నెల్లూరు నగర సిపిఐ సమితి భావిస్తుందని కార్యదర్శి అరిగెల సాయిఓప్రకటనలో తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో ప్రశాంతంగా గ్రామీణ ప్రాంతాలు - ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : చంద్రబాబునాయుడుముఖ్యమంత్రి అయ్యాక అక్రమ కేసుల భయం లేకుండా గ్రామాలు ప్రశాంతంగా ఉన్నాయని నెల్లూరుపార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ప్రజలకు సంక్షేమం,అభివృద్ధి చేసిచూపుతున్నారనిఆయన వ్యాఖ్యానించారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తోకలిసి బుచ్చిరెడ్డిపాలెం పట్టణంవవ్వేరులోరాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలోపాల్గొన్నారు. వేమిరెడ్డి డ్డి దంపతులు గ్రామంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డులు,కొత్తగా పెన్షన్ల మోదుకు సంబంధించినపలుసమస్యలను గ్రామస్థులు వారి దృష్టికి తెచ్చారు. వేమిరెడ్డి దంపతుల ఆదేశాలతోతహసీల్దార్, ఎంపిడిఓపలు సమస్యలకు అక్కడికక్కడేపరిష్కారంచూపారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లా డుతూ పెన్షన్ పంపిణి సందర్భంగాఅవ్వా తాతల ముఖాల్లో ఆనందంచూస్తుంటే చాలాసంతోషంగాఉందన్నారు. నాయకులమధ్య వర్గపోరు గ్రామాభివృద్ధిక ి ప్రధాన ఆంటంకమన్నారు. నాయకులు ఐకమత్యంగా ఉండి గ్రామాభివృద్ధికి పాటు పడాలని హితవు పలికారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు.ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ఇటు రాష్ట్రంలోనూ అటు కేంద్రంలోను ఎన్డీఏ సంకీర్ణ ప్రభు త్వంఉన్న నేపథ్యంలోకేంద్రంనుంచి నిధులుపుష్కలంగా వస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. గ్రామాభివృద్ధికి సంబంధించి చేయాల్సిన పనులనుగుర్తించేందుకు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్గ్రామసభలు నిర్వహించారన్నారు.అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లా డుతూ షాడోల ద్వారా అక్రమ ఇసుక, గ్రావెల్ దందాలు చేయిస్తూ కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు దండుకునే ప్రసన్న కుమార్ రెడ్డి మాజీ అయ్యాకపిచ్చెక్కిప్రవర్తిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి కరపత్రాన్ని అడ్డం పెట్టుకొని తప్పుడు రాతలు రాయిస్తే కోవూరు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఏఏ రియల్టర్ల వద్ద నుంచి ఎంత మొత్తం వసూలు చేశారో చిట్టాఅంతాతనవద్దఉందన్నారు. పనులు చేయకముందే మలిదేవి డ్రైన్ కాంట్రాక్టర్ వద్ద తీసుకున్న అమౌంట్ ఎంతో.. మైపాడు ఫోర్ లైన్ రోడ్డు కాంట్రాక్టర్ వద్ద వసూలు చేసిన మొత్తమెంతో ఆ కాంట్రాక్టర్ల చేతే చెప్పిస్తానన్నారు. తన మంచితనాన్నిచేతకాని తనంగా పరిగణించవద్దని హితవు పలికారు.తెలుగుదేశంపార్టీలోని కొత్త పాత నాయకుల మధ్య సమన్వయంకోసమేమండలాల వారీగా ఇంచార్జిలనునియమించామని, వారిని అనవసరంగా నిందించడం తగదని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. ప్రజాసేవ చేసేందుకు మాత్రమే రాజకీయాలలోకి వచ్చామని, అడ్డగోలు సంపాదన కోసం రాలేదన్నారు.కోవూరునియోజకవర్గ వ్యాప్తంగా ఇంచార్జులుగా తన మనుషులు ఒక్కరూపాయ అవినీతికిపాల్పడినట్లు నిరూపిం చగలవా అని మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సవాల్ విసిరారు. కోవూరు పరిసరాల్లో మురుగు కాలువల్లో గత 30 ఏళ్లుగా మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కనీసం

2

భూములపై న్యాయపరమైన హక్కులు కల్పించడానికి చర్యలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్రంలో పేద ప్రజలకు భూములపై న్యాయ పరమైన హక్కులు కల్పించ డానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.మంగళవారం అమరావతి సచివాలయం నుండి రెవెన్యూ, భూముల రీ సర్వే,ప్రజాసమస్యల పరిష్కార వేదికఅర్జీలు,తదితరఅంశాలపై రాష్ట్ర రెవెన్యూ మంత్రి జిల్లా కలెక్టర్లలతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రెవెన్యూ అంశాలపై ముఖ్య మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రం లో భూముల రీ సర్వే నూరు శాతం పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో ఫ్రీ హోల్డ్ ల్యాండ్స్ వేరఫికేషన్ పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో రెవెన్యూ అంశాలు అసైన్డ్ భూములు, ఇనాము భూములు, డాట్ డ్ ల్యాండ్స్ సమస్యలు పరిష్కరించడానికి 6 జిల్లాలను పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక చేయడం జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రజలకు భూముల పై హక్కులు కల్పించడానికి కలెక్టర్లుభాధ్యత తీసుకోవాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలను వేగవం తంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకో వాలన్నారు. రాష్ట్రంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలు రీ ఓపెన్ కాకుండా చూడాలని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మంలో వచ్చిన అర్జీలను టైం లైన్ పెట్టుకుని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నెల్లూరు నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్,జాయింట్కలెక్టర్కె.కార్తీక్,జిల్లారెవెన్యూఅధికారిఎస్. లవన్న పాల్గొన్నారు.

ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా అళహరి సుధాకర్ దీపారాధన

విశాలాంధ్ర-కావలి : తిరుమల వెంకటేశ్వర స్వామి వారి పవిత్ర లడ్డు తయారీలో వాడిన నెయ్యి అపవిత్రమునకు పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా 30 న సాయంత్రం కావలి నియోజకవర్గం, కావలి పట్టణము, కచేరిమెట్టలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయములో పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా జనసేన నాయకులు, వీరమహిలలు, జనసైనికులతో కలిసి కావలి నియోజకవర్గ ఇంచార్జ్ అళహరి సుధాకర్ దీపారాధన చేశారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ తిరుమల %జూ% హయాములో నియమించిన టీటీడీ పాలకమండళ్లు తిరుమలలో చేసిన ఘోర అపచారాన్ని సనాతనధర్మాన్ని విశ్వసించే ప్రతీ హిందువు ప్రశ్నించి ప్రాయశ్చిత్తము చేసుకోవాలి. ఇలాంటి పరిస్థితులలో కూడా మౌనంగా ఉండటము సమాజానికి మంచిది కాదు అని అన్నారు. పవన్ కళ్యాణ్ దీక్ష 9వ రోజుకు చేరుకోవడముతో రెండు తెలుగు రాష్ట్రాలో జనసేన తరుపున ప్రాయశ్చిత్త దీక్షను పల్లె పల్లెకు తీసుకువెళ్లే క్రమములో ఈ రోజు నుండి వరుసగా 4 రోజులపాటు కార్యక్రమాలు నిర్దేశించడము అయినది అని తెలిపారు. ఈ కార్యక్రమములో సుధీర్, వెంకయ్య, వెంకట్, సాదు శ్రీధర్, బాలు, అగస్టిన్, వినయ్, శ్రీహరి, శ్రీను, చంటి, ఈశ్వర్, వాయిల వెంకి మరియు వీర మహిళలు కొప్పుల లక్ష్మి, ఇంటూరి ప్రసన్న, మొజగిలిశెట్టి పద్మ, మధురి, ఆమని, యామిని, మౌనిక, మజ్జా లక్ష్మి, అంబటి వరలక్ష్మి, ప్రసన్న తదితర నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ను ప్రైవేటీకరణను ఆపాలి-విద్యార్థి యువజన సంఘాల డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్రవ్యాప్తంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ ఈకరణను నిరసిస్తూ విద్యార్థి యువజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నెల్లూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని నిరసన రిలే దీక్షను నిర్వహించారు. ఈ శిబిరంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ,ఏఐడీఎస్ఓ సంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాలనాయకులు ఏఐవైఎఫ్ మున్నా, డివైఎఫ్ఐ రమణ, ఏఐఎస్ఎఫ్ మస్తాన్, ఎస్ఎఫ్ఐ నరేంద్ర, ఏఐడీఎస్ఓ త్రినాథ్ మాట్లాడుతూ విద్యార్థియువజన సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షను తీవ్రతం చేయాలని చెప్పి పిలుపునిచ్చారు. అదేవిధంగా విశాఖ స్టీల్ ప్లాంట్ 32 మందిప్రాణ త్యాగాలతో విశాఖస్టీల్ ప్లాంట్ను నిర్మించు కుంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి,నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లక్షల కోట్లు విలువ చేసే విశాఖ స్టీల్ ప్లాంట్ ని కేవలం30వేల లక్షలకు అదాని,అంబానీ ఫోక్సో కంపెనీలకు అంటగట్టాలని అక్కడ నివసిస్తున్న కార్మికులను అనేక విధాలాగా హింసిస్తూ ఉన్నారని వారు తెలిపారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకునే అవసరం ఎంతైనా మనకు ఉందని వారు తెలిపారు.విశాఖ స్టీల్ ప్లాంట్లో పనిచేస్తున్న కాంట్రాక్టర్లను అదే విధంగా కార్మికులను నిన్న అర్ధరాత్రి 4290 మందిని వాళ్ళ పాసులను రద్దు చేయడం దారుణమని వారుతెలిపారు. ప్రభు త్వం ఒకపక్క ప్రవేటికరణ చేయడం లేదని కేవలం అక్కడున్న స్థలాలు మాత్రం ప్రైవేటు పరం చేస్తున్నామని, అక్కడున్న ఫ్యాక్టరీలు కంపెనీలు చేయటం లేదని చెప్తు బిజెపి ప్రభుత్వం దొంగ దెబ్బ తీస్తున్నారని వారు తెలిపారు.మనుషుల మధ్య మతాల పేరుతో గొడవలు రెచ్చగొడుతూ ప్రజలను దారి

మళ్ళించి విశాఖను పూర్తిగా ప్రవేశికరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం పన్నాగాలు సిద్ధం చేసిందని వారు తెలిపారు. రాష్ట్రంలోనిరుద్యోగసమస్యలు పెరిగిపోతుంట ే ఉన్నపరిశ్రమలను బయటవారికి అమ్ముకుంటూ పోతున్నారనిఏవిధంగారాష్ట్రాన్ని పరిపాలిస్తారో ఇక్కడున్న యువతను ఏ విధంగా ఉపాధి కల్పిస్తారో చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్నివిద్యార్థి యువజన సంఘంనాయకులుప్రశ్నించారునరేంద్ర మోడీ మొండి వైఖరి నశించాలని ఇప్పుడైనా నరేంద్ర మోడీ విశాఖ స్టీల్ ప్లాంట్ ను తక్షణమే ప్రైవేటు పరంచేసే ఆలోచనను విరమింపచేసుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాలతో పాటు ట్రేడ్ యూనియన్, రైతు సంఘాలు అన్నీ కలిసి రాష్ట్ర మొత్తం ఆందోళనలు చేపడతామని అదేవిధంగా భగత్ సింగ్జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విశాఖ స్టీల్ ప్లాంట్ నుదక్కించుకునేదాకావిద్యార్థులు యువజన నాయ కులు అనేక పోరాటాలు చేస్తామని వారుతెలిపారు. ఈకార్యక్రమంలోవిద్యార్థియువజనసంఘాలు ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, పి డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ,ఏఐడీఎస్ఓ, పిడిఎస సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో ప్రశాంతంగా గ్రామీణ ప్రాంతాలు - ఎంపీ వేమిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

పూడికలు తీయించారాఅని ఆమెప్రశ్నించారు.ప్రసన్నకుమార్ రెడ్డి అవినీతి భరించలేకే కోవూరు నియోజకవర్గ ప్రజలు తనను 54 వేల ఓట్ల పైచిలుకు మెజారిటీతోగెలిపించారన్నారు. గతప్రభుత్వ అనాలోచితనిర్ణయాలతోఖజానాఖాళీఅయినా.సీఎం చంద్ర బాబు సమర్థులు కాబట్టి సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నారనిప్రశంసించారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్నచంద్రబాబునాయుడుకి అండగా నిలవాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం అర్బన్, రూరల్ మండల అధ్యక్షులు ఎం.వి.శేషయ్య, బత్తుల హరికృష్ణ, మున్సిపల్ కమీషనర్ చంద్ర శేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మోర్ల సుప్రజ, కౌన్సిలర్ శ్రీదేవి, స్థానిక టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ చిరమన ఆంజనేయులు, జొన్నలగడ్డ శివప్రసాద్, రాజేశ్వరమ్మ, హరనాద్, తాల్ల స్వామి, ప్రభాకర్, చిరమన వంశి, కంచర్ల మురళి చౌదరి, వెంకటేశ్వర్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌లు పంపిణీ చేసిన టిడిపి నేతలు

విశాలాంధ్ర-మనుబోలు : సర్వేపల్లి నియోజక వర్గ శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా ఫించన్ పంపిణి లో భాగంగా. ప్రతి నెల ప్రశాంతంగా కూటమి ప్రభుత్వం మనుబోలు మండలం మడమ నూరు పంచాయతీ పర్లపాడు గ్రామం లోనగదు చెల్లింపులు ఇంటి వద్దకు వెళ్లి ప్రత్యక్షంగా అందచేస్తుంటే ప్రజలు చంద్రన్న ప్రభుత్వం ను దీవిస్తూఆశీర్వదిస్తూ నెల మొదలవ్వగానే మా పెద్ద బిడ్డమా ఇంటి ఖర్చులు కొరకు మాకు డబ్బులు పంపినార అంటూ కళ్ళు తుడుచుకుంటూనిద్ర కళ్ళతో వారు నగదును అందుకుంటూచాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఇది కదా జన రంజక పాలన చంద్రన్న సారధ్యం లోనే సాధ్యం అనుటకు ప్రత్యక్ష నిదర్శనం.ఈ కార్యక్రమం టిడిపి మండల నాయకులు మరియు పంచాయతీ నాయకుల ఆధ్వర్యంలో పర్లపాడు గ్రామలో నాయకులు మరియు కార్యకర్తలు లంకేపల్లి సంజివయ్య నాయుడు, చావావెంకటేశ్వర్లు నాయుడు , కూరపాటి.సురేష్, దొడ్డపనేని.రామకృష్ణ, బొడ్డు. ప్రసాద్, పరసా.మనోజ్ కుమార్ , కూరపాటి.వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

వయో వృద్ధులను సంరక్షిద్దాం,గౌరవిద్దాం :లోక్‌సత్తా నేత మాలకొండ రెడ్డి

విశాలాంధ్ర-కావలి : సమాజంలో వాయో వృద్ధుల సంరక్షణ, పోషణ సామాజక భాద్యత అని లోక్ సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటి సభ్యులు యం.మాల కొండ రెడ్డి కోరారు.మంగళవారం నాడు ప్రపంచవయో వృద్ధులదినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూవయో వృద్ధులను గౌరవించి వారి అనుభవాలను, విజ్ఞానాన్ని సమాజానికి అందించాల్సిన భాద్యత మన పై ఉందన్నారు.వృద్ధుల పోషణ, సంరక్షణ కొరకు 2007లో కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకొని రావడం జరిగిందన్నారు. వృద్ధులను నిర్లక్ష్యం చేసి నిరాదరణకు గురి చేస్తే వారికి మూడు నెలలు జైలు లేదా ఐదు వేలు రూపాయలు జరిమానా విదిస్తారని తెలిపారు.నిరాదరణ కు గురి ఐన వృద్ధులు లోక్ అదాలత్ ద్వారా ఉచ్చిత న్యాయ సహాయము , న్యాయ సలహాలు పొంది రక్షణ పొందాలని కోరారు . బిడ్డలు తల్లిదండ్రులును వృద్ధులు ను గౌరవించి ఆదరించాలని కోరారు.

గుర్రం జాషువా బోయి భీమన్న జయంతి

విశాలాంధ్ర -నెల్లూరు టౌన్ : బాలాజీ నగర్ లోనిగీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నెల్లూరు జిల్లా సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో మంగళవారం మూడున్నర గంటలకు శ్రీ బోయి భీమన్న, గుర్రం జాషువా జయంతోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేదిక సభ్యులు పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు. బాలాజీ నగర్ లోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గుర్రం జాషువా బోయి భీమన్న జయంతోత్సవాల సందర్భంగా వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేసి వారికి బహుమతులు ప్రధాన చేయడమైనది. పైకార్యక్రమంలో వేదిక సభ్యులు లక్ష్మీనారాయణ మోవిడి శ్రీనివాసులు, కృష్ణమూర్తి, కార్యదర్శి గోళ్ళ కేశవులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కరస్పాండెంట్ వెంకట్రామయ్య ఉపాధ్యాయినీలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

మాలల గ్రామచైతన్య సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు నియోజకవర్గ మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరవహిస్తున్న కందుకూరు నియోజకవర్గ గ్రామ చైతన్య సదస్సులలో భాగంగా సోమవారం నాడు వలేటివారిపాలెం మండలం చెర్లోపాలెం గ్రామం లో మాలల చైతన్య సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు కు మద్దులూరి రమణయ్య మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ టంగుటూరు అధ్యక్షత వహించగా. ఉమ్మడి ప్రకాశం జిల్లా మాల ఉద్యోగుల సంగమ్ ఉపాధ్యక్షులు మరియు కందుకూరు నియోజకవర్గ మాల ఉద్యోగుల సంగమ్ కోర్ కమిటీ కన్వీనర్ చిడితోటి శ్రీరాములు గారు. వలేటివారిపాలెం మండలం నలదలపూరు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బీరకాయల మాధవ రావు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు, క్రిమిలేయర్ కు వ్యతిరేకంగా, రాజ్యాంగ పరిరక్షణ కోసం, మాలలందరు ఐక్యత తో ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు చనమాల కోటేశ్వరరావు, పొనుగోటి రామారావు, నల్లపు చంద్ర శేఖర్, సిహెచ్. బాబురావు, దాసరి ఆదినారాయణ మరియు గ్రామ పెద్దలు, యువకులు, అంబేద్కర్ వాదులు, ఉద్యోగులు పాల్గొని సదస్సు ను జయప్రదం చేశారు.

ఏరియా హాస్పిటల్ బ్లడ్ సెంటర్‌లో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-కావలి : ఏరియా హాస్పిటల్ బ్లడ్ సెంటర్‌లో రక్తదాన శిబిరాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలో రక్త దాతలు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం. కావలి ప్రభుత్వ ఆసుపత్రిలో అనేకమార్లు రక్తదాన శిబిరం నిర్వహించినందుకు గాను , కాలేజీలో యువతకు రక్తదానం మీద అవగాహన సదస్సు నిర్వహించారు. స్వచ్ఛందంగా అనేకమార్లు రక్తదానం చేసిన యువతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కావలి ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన అనేకమంది వైద్యులు రక్తదానం చేయడం మంచిదని రక్తదానం ఒక ప్రాణాన్ని కాపాడుతుందని అని తెలిపారు, రక్తమనేది మనలో ఉత్పత్తి ఏదైతే తప్ప అది ఎక్కడ మన కొనలేమని తెలిపారు, ఒక ప్యాకెట్ రక్తం ముగ్గురు ప్రాణాలు కాపాడుతుంది అని అన్నారు, అంతేకాకుండా ఎవరైతే గర్భవతులకు రక్తం లేకుండా ఇబ్బంది పడుతున్నారో వాళ్లకు మనం ఇచ్చే రక్తం ఉపయోగపడుతుందని తెలిపారు, కావలి ప్రభుత్వ ఆసుపత్రికి అనేకసార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకు వి సేవా ఫౌండేషన్ ఫౌండర్ వినయ్ కుమార్, సరదాస్ కావాలి టీం లీడర్

మేడం బినోమి, విట్స్ కాలేజ్ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మధుకర్ కు, కావలి ప్రభుత్వాసుపత్రిలు చెందిన సాహితిప్రియకు, అభివృద్ధి కమిటీ డైరెక్టర్ బొప్పా సాయి నీ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సూపర్డెంట్ పద్మావతి. ఆర్ ఎం ఓ ప్రమీల. బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ విజయ వాణి, డాక్టర్ మాలాద్రి, డాక్టర్ రోహిత్, డాక్టర్ చైతన్య, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ నాగ భార్గవి, డాక్టర్ రోజ్లిన్ పాల్, ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్స్ రామకృష్ణ, బొప్పా సాయి, నాగలక్ష్మి, శివ మరియు కావలి హాస్పిటల్స్ నర్సెస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

మండల వ్యాప్తంగా ఎన్‌టిఆర్ పెన్షన్‌లు పంపిణీ

విశాలాంధ్ర-మర్రిపాడు : మండలం లోని అన్నీ గ్రామాల్లో మంగళవారం ఎన్టీఆర్ పెన్షన్ పథకం అర్హులైన లబ్ధిదారుల ఇంటింటికి అధికారులు టీడీపీ నాయకులు వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు.మర్రిపాడులో మైనారిటీ నాయకులు గౌస్ భాష సన్నువారి పల్లి గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు దుద్దుగుంట రామకృష్ణారెడ్డి,యువ నాయకులు దుద్దుగుంట శ్రీనివాసులు ,రవీంద్రబాబు వృద్ధులు, వితంతులు, దివ్యాంగులకు పెన్షన్ అందజేశారు. ఈ కార్యక్రమం లో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర-మనుబోలు : మండలంలోని, పిడురు పాలెం, బద్దేవోలు, పిడూరు, వీరంపల్లి, మడమనూరు, లక్ష్మీ నరసాపురం ముద్దుమూడి, కొమ్మల పూడి, చెరుకుమూడి జట్ల కొండూరు, కొమ్మలపూడి, తదితర గ్రామంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాలతో సచివాలయ సిబ్బందితో కలిసి టీడీపీ నాయకులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను మంగళవారం పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి అవ్వ తాతలకు, వితంతువులకు, దివ్యాంగులకు పెన్షన్ లను అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదట వృద్ధులు, వితంతువులు వికలాంగులకు పింఛన్ల పథకం ప్రవేశపెట్టింది దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పేరుతో దేశంలోనే అత్యధిక ఫించన్ ఇస్తున్నది ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి పొన్నూరు రామకృష్ణయ్య మధు నాయుడు, పచ్చిపాల రామిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, కలికి రమేష్ రెడ్డి రాయపాటి కిరణ్, విందోటి భాస్కర్ రెడ్డి, సానే వెంకటరమణయ్య చల్లగిరి ప్రసాద్, లక్ష్మయ్య పొట్టేలు ప్రసాద్, జయ రామయ్య, రామకృష్ణయ్య ,సుధీర్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్న తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు మండలం , పందలపాడు గ్రామంలో అక్టోబరు నెల ఒకటో తేదీ తెల్లవారుజాము నుంచే ప్రభుత్వ అధికారులచే పంపిణీ చేయుచున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ ఆదిలక్ష్మి , అంగన్వాడీ వర్కర్ శశికళతో కలిసి పెన్షన్లు పంపిణీ చేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా మోషే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల ఒకటో తేదీ ప్రభుత్వ అధికారుల ద్వారా ఇంటివద్దకే వచ్చి వృద్ధులు , వితంతువులకు 4000 వేల రూపాయలు మరియు వికలాంగులకు 6000 వేల రూపాయలు పెన్షన్లు పంపిణీ చేయడంతో పెన్షన్ దారులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు మోషే మీడియాకు తెలియజేశారు. వాలంటరీ వ్యవస్థతో సంబంధం లేకుండా ఒకటో తేదీనే ప్రభుత్వ అధికారులచే పూర్తిస్థాయిలో పెన్షన్లు పంపిణీ చేయించడం హర్షించదగ్గ పరిణామన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గౌడపేరు శ్యాంసన్ , వర్ల జోసెఫ్ కిషోర్ , వర్ల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పండుగవాతావరణంలోపెన్షన్ల పంపిణీ-ఎమ్మెల్యే కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జిల్లా వ్యాప్తంగా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉదయం నుండే ఇంటింటికి వెళ్లి వృద్ధులు, దివ్యాంగులకుపెన్షన్లు అందజేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 2వ డివిజన్ పెద్ద చెరుకూరులో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం అక్కడ జరిగిన ఆత్మీయ సమావేశంలో కోటంరెడ్డి మాట్లాడుతూఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుండే పెంచిన పెన్షన్లు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరారు. పోలవరం పూర్తి చేయడమే కాకుండా, అంతర్జాతీయస్థాయిలో రాజధాని అమరావతిని తీర్చిదిద్దేందుకు చంద్రబాబు వేగంగా అడుగులు ముందుకు వేస్తున్నారని కొనియాడారు. ఇచ్చిన ప్రతీ మాట,ప్రతీ హామీ కూటమిప్రభుత్వంనెరవేరుస్తుందని కోటంరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిఇఇ గా ఎన్ సురేష్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర -అనంతసాగరం : అనంతసాగరం మండలం సోమశిల ప్రాజెక్టు సబ్ డివిజన్ టు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఎన్ సురేష్ మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలో భాగంగా కలువాయి సబ్ డివిజన్-టులో విధులు నిర్వహిస్తూ సోమశిల సబ్ డివిజన్-టుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ సురేష్ సోమశిల ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బొమ్మిరెడ్డి దశరథరామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ సురేష్‌ను గతంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ పనిచేసిన అంకమ్మ రావు, సురేంద్రబాబు, ప్రస్తుతం సోమశిల ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న జేఈలు గురు ప్రసాద్, పెద్దిరాజు, హరి, ప్రాజెక్టు సిబ్బంది అభినందించారు.

నాన్ బాస్మతి తెల్ల బియ్యం ఎగుమతులపై నిషేధం ఎత్తివేత: బీజేపీ జిల్లా నేత బోలా శీను

విశాలాంధ్ర - మనుబోలు: నాన్ బాస్మతి బియ్యం ఎగుమతులపై కేంద్రం ఎగుమతి ఆంక్షలను సవరించిందని జిల్లా బిజెపి నేత బాల శీను పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ. నాన్ బాస్మతి తెల్ల బియ్యం (రా రైస్) పై ఇప్పటి వరకు ఉన్న ఎగుమతి నిషేధాన్ని ఎత్తివేసిందని, వెంటనే అమలులోకి వచ్చే ఈ నిర్ణయంతో ఇక నుండి దేశం నుండి రా రైస్ స్వేచ్ఛగా ఎగుమతులు జరుపుకోవచ్చు. అయితే రా రైస్ బియ్యం ఎగుమతులకు కనీస ఎగుమతి ధరను టన్నులకు 490 డాలర్లుగా నిర్ణయించారు. అలాగే బాయిల్డ్ బియ్యంపై ఇప్పటి వరకు అమలులో ఉన్న ఎగుమతి పన్ను 20 శాతం నుండి 10 శాతానికి తగ్గించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో బియ్యం ఎగుమతిదారులు, మిల్లర్లు హర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల దేశ రైతాంగం కూడా లాభపడుతుందన్నారు.

ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్‌లకు వ్యతిరేకంగా మాలల పోరాటం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం : కందుకూరు నియోజకవర్గ మాల ఉద్యోగుల సంగమ్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న కందుకూరు నియోజకవర్గ గ్రామ చైతన్య సదస్సులలో భాగంగా వలెటివారిపాలెం మండలం చెర్లోపాలెం గ్రామంలో మాలల చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మద్దులూరి రమణయ్య మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ టంగుటూరు అధ్యక్షత వహించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా మాల ఉద్యోగుల సంగమ్ ఉపాధ్యక్షులు, కందుకూరు నియోజకవర్గ మాల ఉద్యోగుల సంగమ్ కోర్ కమిటీ కన్వీనర్ చిడితోటి శ్రీరాములు, వలెటివారిపాలెం మండలం నలదలపూరు ప్రధానోపాధ్యాయులు బీరకాయల మాధవరావు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు, క్రిమిలేయర్ కు వ్యతిరేకంగా, రాజ్యాంగ పరిరక్షణ కోసం, మాలలందరు ఐక్యత తో ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు చనమాల కోటేశ్వరరావు, పొనుగోటి రామారావు, నల్లపు చంద్ర శేఖర్, బాబురావు, దాసరి ఆదినారాయణ మరియు గ్రామ పెద్దలు, యువకులు, అంబేద్కర్ వాదులు, ఉద్యోగులు పాల్గొని సదస్సు ను జయప్రదం చేశారు. సదస్సులో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి జై భీమ్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడి తోటి రాములు ఉమ్మడి ప్రకాశం జిల్లా మాల ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు, కందుకూరు నియోజకవర్గ మాల ఉద్యోగుల సంగమ్ కోర్ కమిటీ కన్వీనర్ మరియు సంఘ సభ్యులు. పాల్గొన్నారు.

100 రోజుల్లోనే రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు

మండల టీడీపీ అధ్యక్షుడు అల్లం హనుమంతరావు

విశాలాంధ్ర - దగదర్తి : 100 రోజుల్లోనే రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అల్లం హనుమంతరావు పేర్కొన్నారు. కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని యలమంచిపాడులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సచివాలయ సిబ్బందితో కలసి టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేస్తూ, చంద్రబాబు ప్రభుత్వం 100 రోజుల్లో చేసిన ప్రగతిని కూడా వివరించారు. పెన్షన్ మొత్తాన్ని ఒకేసారి రూ. 1000 పెంచి మూడు నెలల ముందు నుంచే ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుది అని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రంలో పరిపాలన సాగుతుందని కొనియాడారు. దీపావళి నుండి మూడు ఉచిత సిలిండర్లు ఇచ్చే పథకాన్ని చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తున్నారని ఆయన తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని సంక్షేమ పథకాలను చంద్రబాబు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. సూపర్ సిక్స్ లోని అన్ని పథకాలను త్వరలోనే ప్రవేశపెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాకానికి అభినందనలు తెలిపిన పిడూరుపాలెం వైసిపి నేతలు

విశాలాంధ్ర- మనుబోలు: జిల్లా వైసీపీ అధ్యక్ష పదవి కాకానిని నియమించడంతో పిడూరు పాలెం గ్రామ సీనియర్ నాయకులు ఏడెం మల్లికార్జున్ రెడ్డి అభినందన తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని 10 నియోజకవర్గాలతో పాటు కందుకూరు నియోజకవర్గం కలిపి 11 నియోజకవర్గాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ కాకాని గోవర్ధన్ రెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమించిన శుభ సందర్భంగా మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని పిడూరు పాలెం గ్రామ వైసిపి నాయకులు కలిసి బొకే అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పొంగూరు శ్రీకాంత్ రెడ్డి, కలిచెట్టి జయ శేఖర్ రెడ్డి, నువ్వూరు పద్మా రెడ్డి తదితరులు ఉన్నారు.

ఓం నమో నారాయణాయ మంత్ర పఠనం

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలోని అప్పల దరువు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం జనసేన సర్వేపల్లి నియోజకవర్గం బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఓం నమో వెంకటేశాయ కార్యక్రమం నిర్వహించారు. సర్వేపల్లి నియోజకవర్గం జనసేన నాయకులు సురేష్ నాయుడు మాట్లాడుతూపవన్ కళ్యాణ్ పిలుపుమేరకు మంత్ర పఠనం కార్యక్రమం కొనసాగించడం జరిగింది. తిరుమల శ్రీవారి అత్యంత ప్రీతికరమైన ప్రతిష్టగాంచిన ప్రపంచ ప్రఖ్యాతగాంచిన శ్రీవారి లడ్డు ప్రసాదంలో జరిగిన కల్తీ కి ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో ఆయన వెంట నడుస్తూ సర్వేపల్లి నియోజకవర్గం లో కూడా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రాయశ్చిత్త ప్రత్యక్ష తీసుకున్న సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు కొనసాగే కార్యక్రమాలలో భాగంగా ఈరోజు కప్పలదొరునందు స్వామివారి మంత్ర పఠనం తో పాటు వచ్చే భక్తులకి ప్రసాదం అందించే విధంగా కార్యక్రమాన్ని కొనసాగించడం జరిగింది అందులో భాగంగా కప్పలదరువు స్కూల్ నందు పిల్లలకి ప్రసాదాన్ని పంచిపెట్టడంతోపాటు సనాతన ధర్మం యొక్క గొప్పతనాన్ని వారికి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేనివాణి భవాని నాయుడు స్థానిక మండల నాయకులు బోలా అశోక్, సుమన్ రహమాన్, చిన్న, కిషోర్, తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బేపల్లి అంకయ్య తదితరులు పాల్గొన్నారు

పొలం పిలుస్తుంది :వ్యవసాయ అధికారి హేమంత్.భరత్ కుమార్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలో మంగళవారం సింగమ నేనిపల్లి , నేకునంపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగమనేని పల్లి గ్రామ సర్పంచ్ అత్తోటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడుకొని పెంచాలి సూచించారు. అలానే వ్యవసాయ శాఖ వారి సలహాలు సూచనలు తప్పనిసరిగా పాటించి నాణ్యమైన అధిగ దిగుబడిలను ఆశించాలని తెలియజేశారు శనగ, పంటలలో ఉత్తమ యాజమాన్య పద్ధతులను వివరించారు. శనగ పంటలో నేలద్వారా సంక్రమించే ఎండు తెగులు, మొదలుకుళ్ళు, వేరుకుళ్ళు తెగుళ్లను నివారించడానికి 2కిలోల ట్రైకోడర్మావిరిడె, 2 కిలోల సూడోమోనాస్ జీవ శిలీంద్ర నాశినులను 100 కిలోల పేడ ఎరువులో కలిపి 15 రోజులు నీడలో మగ్గబెట్టి ఎకరా పొలంలో తేమ వున్నపుడు చల్లుకోవాలని తెలిపారు. అలాగే మినుములో కిలో విత్తనానికి 5 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ 600 మందుతో విత్తనశుద్ధి చేసుకోవాలని తెలిపారు. డిఏపి ఎరువు బదులుగా ఎకరాకు 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్, 20 కిలోల యూరియా ఎరువులను ఆఖరు దుక్కిలో వేసుకోవాలని తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారి పి బ్రహ్మ సాయి ఉద్యానవన పండ్ల తోటల్లో లో సబ్సిడీలు గురించి వివరించారు ఉద్యానవన శాఖ ద్వారా స్ప్రేయర్స్, ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్స్, సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వై ప్రభు. పశు సంవర్ధక సహాయకురాలు ఓ మౌనిక, గ్రామ రైతులు పాల్గొన్నారు.

గంగమాన్యం ఎక్కడఉందో తేల్చండి-వైకాపా

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు యాదవులకు కుల దైవమైన గంగమ్మకు దీప దూపనైవేద్యాలు సమర్పించడం కష్టంగా ఉంది. గతంలోపూర్వీకులు గుడి నిర్వహణకు ఏర్పాటుచేసిన గంగమాన్యం ఇప్పటికీ దస్త్రాలలో కానవస్తుందన్నదని, క్షేత్రస్థాయిలో ఎక్కడఉందో ప్రస్తుతం అధికారంలోని తెలుగుదేశం నాయకులు రెవెన్యూ అధికారులచే సర్వేచేయించి దేవస్థానానికి అప్పగించగలిగితే గ్రామదేవతలైన పోలేరమ్మ గంగమ్మ ఆశీస్సులులభిస్తాయని వైకాపా మండలకన్వీనర్ వీరరఘు అన్నాడు. మంగళవారంతమపార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రికవిలేకరులసమావేశంలో ఆయనమాట్లాడుతూ, రెండు రోజులక్రితం తెలుగుదేశం నాయకులు తనపైచేసిన ఆరోపణల నిగ్గుతేల్చుకునేందుకు తానుఎప్పుడైనాఎక్కడికైనా రావడానికి సిద్ధమన్నారు. తన సంగతి తేల్చడంలోని చొరవ గంగమాన్యం తేల్చడంలో చూపితే గ్రామానికి మేలుచేసినవారవతారన్నారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఆయనతండ్రి రాజశేఖరరెడ్డి కులమతాలపై అనుచితవ్యాఖ్యలు చేసిన తెలుగుదేశం నాయకులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నామన్నారు. పై కార్యక్రమంలో ఎస్ జి వి కండ్రిక సర్పంచ్ ఉప్పాల మాచర్ల, జక్కపల్లి గూడూరు సర్పంచ్ బండ్ల సురేష్, ఎంపీటీసీ సభ్యుడు సుందరరాజు, మండలయువత అధ్యక్షుడు మేకలశ్రీనివాసులు, సీనియర్ నాయకుడు తుమ్మల రమణయ్య వైకాపా నాయకులుపాల్గొన్నారు.

ఆర్ఎస్ఆర్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలుమండలం కడనూతలలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలోమంగళవా రం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ కార్యక్రమానికి కళాశాలడైరెక్టర్ డాక్టర్ కే రాజారెడ్డి ముఖ్యఅతిథిగా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్వీ రమణారెడ్డి అతిథిగా, విచ్చేసి ఫ్రెషర్స్ డే ఉద్దేశాన్నిగురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారని తెలిపారు. అనంతరంవిద్యార్థిని విద్యార్థులచేసిన నృత్య ప్రదర్శనలు, కేరింతలు, డీజే ధ్వనులతో ఆర్ఎస్ఆర్ ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో హెచ్ అండ్ ఎస్ హెచ్ ఓ డి డాక్టర్ లక్ష్మి అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, తదితరులు ఉత్సాహంతో, ఉల్లాసంతోపాల్గొని విజయవంతంచేశారు.

మహాలక్ష్మి అమ్మకు పొంగళ్ళతో మొక్కులు

02

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీ గురవయ్య సాలలోని మహాలక్ష్మి, పోలేరమ్మలకు మంగళవారం సద్ది పోసి నవరాత్రి బ్రహ్మోత్సవాలను ప్రారంభించినట్టు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సుమారు 20 ఏళ్ల క్రిందట ఇలాంటి బ్రహ్మోత్సవాలు మహాలక్ష్మి చేయడం జరిగిందన్నారు. తిరిగి ఈ ఏడాది బ్రహ్మోత్సవాలను ఘనంగా చేయాలని గ్రామ ప్రజలు కోరిక మేరకు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. దసరా సందర్భంగా ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణలో ఉంటాయని, ప్రత్యేక పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందని కావున గ్రామంలోని ప్రజలు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి తీర్థ ప్రసాదాలు తీసుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

ఇందిరమ్మ కాలనిలో అక్రమ కట్టడాలు..స్పందించని ఆధికారయంత్రాంగం

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీలోని మద్దుల మడుగు సమీపంలోని ఇందిరమ్మ కాలనిలో ప్రభుత్వ గదిని అక్రమించి పై స్లాపు పగలగొట్టి చుట్టుపక్కల ఆక్రమించుకొని కట్టడాలు కడుతున్న పట్టించుకోని అధికారులు తూతూ మంత్రంగా కేసులు గట్టి చేతులు దులుపుకున్న సంబంధిత అధికారులని స్థానికులు తెలియజేసారు. ఇప్ప టికైన సంబంధిత అధికారులు విచారించి ప్రభుత్వ కార్యాలయాన్ని పగల కొట్టినందుకు,ప్రభుత్వ అస్తులను ఆక్రమించిన వారందరిపై స్థానికులతో విచారించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానికులు తెలియజేసారు. మీరు స్పందించక పోతే జిల్లా కలెక్టర్‌కి పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కి, లోకాయుక్తకు ఫిర్యాదు చేస్తామని తెలియజేసారు.

ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ కార్యక్రమం : ఎస్ఎస్ఆర్ నాయుడు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలో పలు గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ నెంబర్ షిప్ డ్రైవ్ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,వెంకటగిరి నియోజక వర్గ ఇన్చార్జి ఎస్ఎంఎస్ఆర్ నాయుడు చెల్లటూరు,ఆదూరుపల్లి, శానాయ పాలెం, తానంచర్ల, సంక్రాంతిపల్లిలో బీజేపీ నెంబర్ షిప్ డ్రైవ్ కార్యక్రమం నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

బిసి కాలనీ పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర-ఉదయగిరి : పట్టణంలోని బీసీ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (తెలుగు)ను స్థానిక మండల విద్యా శాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. దసరా సెలవుల నేపథ్యంలో విద్యార్థులు అందరూ ఇంటి వద్దనే జాగ్రత్తగా ఉండాలని, నీటి గుంటలు ఉన్నచోటకు వెళ్లకూడదని, ఎండలలో తిరగకుండా ఉపాధ్యాయులు ఇచ్చిన ఇంటి పనిని జాగ్రత్తగా ప్రతిరోజు చేస్తూ ఉండాలని అన్నారు విద్యార్థులకు ఇచ్చిన కథల పుస్తకాలు ప్రతిరోజు సాయంత్రం పూట చదవాలని విద్యార్థులకు సూచించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కరేడు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - ఉలవపాడు :మండలంలోని కరేడు పాతాళం పాతాళం వెంకటసుబ్బయ్య శ్రేష్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 19 పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పన్నూరు శ్రీనివాసులు తెలియజేశారు. సోమవారం సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో జరిగిన అండర్ 19 ఉమ్మడి ప్రకాశం జిల్లా వాలీబాల్, కబడ్డీ ,టెన్నికాయిట్ జిల్లా జట్ల ఎంపిక పోటీలలో పాఠశాలకు చెందిన పదో తరగతి చదువుతున్న వి.భారతి, వి.మేఘన, కె సుష్మ వాలీబాల్ జట్టుకు, కె.నిరీష, వి.రోహిణి కబడ్డీ జట్టుకు 9వ తరగతి చదువుతున్న బి.నందిని టెన్నికాయిట్ జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీ ఓగుబోయిన శ్రీనివాసులు తెలియజేశారు. వీరు వివిధ జిల్లాల్లో జరిగే వాలీబాల్, కబడ్డీ, టెన్నికాయిట్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్లలో పాల్గొంటారు. ఎంపికైన విద్యార్థులను మంగళవారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కోటంగారీ బాలేశ్వరరావు, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, స్టాఫ్ సెక్రెటరీ కె.కృష్ణ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది గ్రామస్తులు అభినందించారు.

సమాజంలో అందరూ సమానులే-రిటైర్డ్ ఐఏఎస్ కర్ర పరుశురామయ్య

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : జి వి ఆర్ ఆర్ కాలేజీలో నెల్లూరు జిల్లా సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బోయి భీమన్న గుర్రం జాషువా జయంతోత్సవాల సందర్భంగా కర్ర పరుశురామయ్య రిటైర్డ్ ఐఏఎస్ ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు. సమాజంలో అందరూ సమానులేనని గుర్రం జాషుఎ, డాక్టర్ బోయి భీమన్న వారి యొక్క కవితలతో పద్యాలతో గద్యాలతో సమాజానికి తెలియజేశారు. పాలేరు నుంచి పద్మశ్రీ అవార్డు అందుకున్న బోయి భీమన్న తమ రచనలతో సమాజానికి సమానత్వం కోసం అనేక సూచనలు చేశారు. సమాజంలో అందరూ సమానత్వంతో ఉన్న నాడే సమసమాజ స్థాపన ఏర్పడుతుందని బోయి భీమన్న కలలు కన్నారు ఈ క్రమంలోనే పాలేరు గుడిసెలు కాలిపోతున్నాయి. జానపద ని జాబులు పడమట గాలి రాగ వైశాకి మొదలైన కవిత్వాలతో తెలియజేసినారు, గుర్రం జాషువా అసమాన ప్రతిభతో, అనేక ఇబ్బందులు ఎదుర్కొని సమాజంలో ఉన్న లోటిపాట్లను ఎత్తుచూపుతో గబ్బిలం ద్వారా తన సందేశాన్ని శివునికి పంపి నా యొక్క మొర ఆలకించండి ప్రభువు అని తెలియపరిచారు. ఎవరు ఏమి చెప్పినా సమాజంలో ప్రతి ఒక్కరు చదువుకోవాలి ప్రతి ఒక్కరు ఎదగాలి అందరూ సమానంగా ఉండాలి తారతమ్యాలు ఇంకనైనా వదలండి అని తెలియజేసి, సమాజంలో ఉన్న రుగ్మతులను తొలగించాలంటే యువత ప్రముఖ పాత్ర పోషించాలని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు మోవిడి శ్రీనివాసులు , వేదిక కార్యదర్శి గోళ్ళ కేశవులు కాలేజీ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ ప్లాట్ల యజమానులను గుర్తించి నోటీసులు - కమిషనర్ సూర్యతేజ

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నగర పాలక సంస్థ పరిధిలోని ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి పరిశుభ్రంగా ఉంచుకునేలా నోటీసులు జారీ చేయాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక రైల్వే ఫీడర్స్ రోడ్డు, రంగనాయకులపేట, మూలాపేట గణేష్ ఘాట్, హరనాధపురం తదితర ప్రాంతాల్లో కమిషనర్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ సమర్ధవంతంగా నిర్వహిస్తే, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేయడాన్ని ఆపగలమని వివరించారు. గణేష్ ఘాట్ వద్ద పశువులను కట్టివేయడం, పరిసరాలను అపరిశుభ్రం చేయడంపై ఫిర్యాదు అందుకున్న కమిషనర్ ఘాట్ ప్రాంగణాన్ని పరిశీలించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్థానికులను హెచ్చరించి, పశువులను గోశాలకు తరలించాలని వెటర్నరీ వైద్యుని ఆదేశించారు. అనంతరం 49వ డివిజనులో వృద్ధులు, వితంతువులకు సామాజిక భరోసా పెన్షన్లను కమిషనర్ అందజేశారు. స్థానిక సమస్యలను మాజీ కార్పొరేటర్ కప్పిర శ్రీనివాసులు కమిషనర్‌కు వివరించారు. హరనాధపురంలోని ఖాళీ ప్లాట్ పై అందుకున్న ఫిర్యాదును కమిషనర్ నేరుగా వెళ్లి పరిశీలించారు. ప్లాట్లను పరిశుభ్రంగా వుంచుకొని వాటిని గుర్తించి యజ మానులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఖాళీ ప్లాట్లలో నగర పాలక సంస్థ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక సచివాలయాలను సందర్శించి కార్యదర్శులతో మాట్లాడారు.స్థానిక సమస్యలపై త్వరితగతిన స్పందించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, రెవెన్యూ విభాగం అధికారి సమద్, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉలవపాళ్ళలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - దగదర్తి : మండలంలోని ఉలవపాళ్ల గ్రామంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాలతో సచివాలయ సిబ్బందితో కలిసి టీడీపీ నాయకులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను మంగళవారం పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి అవ్వ తాతలకు, వితంతువులకు, దివ్యాంగులకు పెన్షన్ లను అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదట వృద్దులు, వితంతువులు వికలాంగులకు పింఛన్ల పథకం ప్రవేశపెట్టింది దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పేరుతో దేశంలోనే అత్యధిక ఫించన్ ఇస్తున్నది ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుది అని అన్నారు. దామవరం ఎయిర్ పోర్టు నిర్మాణంతో దగదర్తి మండలంతో పాటు కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందనుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పొట్టేళ్ల శ్రీనివాసులు, వేమిశెట్టి వెంకన్నబాబు, చల్ల రాంబాబు, శ్యామ్ సన్, పోలిశెట్టి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు..

పిబిఆర్ విట్స్‌లో సూచనలు ఇస్తున్న రాష్ట్ర పరిశీలకులు

విశాలాంధ్ర-కావలి : 3వ తేదీ నుండి జరుగ బోవు ఉపాధ్యాయ అర్హత పరీక్ష.పరీక్షా కేంద్రాలను (1) పిబిఆర్ ఇంజనీరింగ్ కాలేజ్, కావలి (2) ఆర్ ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ బోగోలు(3)లియోన్ డిజిటల్ పొట్టేపాలెం, నెల్లూరు (4) నారాయణ ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ కాలేజి,నెల్లూరు కేంద్రాలను రాష్ట్ర పరిశీలకులు నాగేశ్వరరావు, డైరెక్టర్ ఏపీ ఓపెన్ స్కూల్, గుంటూరు సందర్శించారు. ఈ సందర్భంగా డిపార్ట్మెంటల్ అధికారులుకు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు, అభ్యర్థుల హాల్ టికెట్లలో ఏవైనా తప్పిదాలు ఉన్నచో, సరైన ధ్రువ పత్రాలు పొంది వాటిని సరిచేయాలన్నారు. ఆ వివరాలను రోజువారి జిల్లా కేంద్రానికి తెలియజేయాలని, పరీక్షల అనంతరం చివరి రోజు సరి చేసినటువంటి నామినల్ రోల్స్ ను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయమునకు అందజేయాలని తెలిపారు, పరీక్షా కేంద్రంలో త్రాగునీటి వసతి, టాయిలెట్ సౌకర్యం, ఎలక్ట్రిసిటీ, మెడికల్ సౌకర్యం భద్రత వంటివి అందుబాటులో ఉండే విధంగా చూడాలని తెలిపారు. వారి వెంట ఉపవిద్యాశాఖ అధికారి నెల్లూరు, కావలివారు అదే విధంగా మండల విద్యాశాఖ అధికారులు, కావలి , బోగోలు, నెల్లూరు వారు కూడా వెంట వున్నారు.

పింఛన్ల పథకం టిడిపిదే

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పింఛన్ల పథకాన్ని ప్రవేశపెట్టింది తెలుగుదేశం పార్టీ ఏర్పాటుచేసిన నందమూరి తారక రామారావు అని, దానిని పూర్తిస్థాయిలో అమలు చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం గౌరవాధ్యక్షులు, జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ తెలిపారు. వృద్ధాప్యంలో వృద్ధులు పడుతున్న ఇబ్బందులను, భర్త లేని వితంతువులను చూసిన ఎన్టీ రామారావు ఈ వృద్ధాప్య పింఛన్ పథకాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టారన్నారు. అయితే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దానిని 4వేల రూపాయలు వంతున వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు రూ. 6000, పూర్తిస్థాయి వికలాంగులకు రూ.15 వేలను పింఛన్‌గా ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి దేశంలోనే చంద్రబాబు నాయుడు అని ఆయన తెలిపారు. మంగళవారం బ్రహ్మదేవం పంచాయతీలో బూత్ నెం 125,126,127,128,129లలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు ఆలూరు విష్ణు వర్ధనరావు, కలికి మధుసూదన్ రెడ్డి, చింతా సుబ్బరామిరెడ్డి, దువ్వూరు ప్రభాకర్ రెడ్డి, పిన్నప రెడ్డి దయాకరరెడ్డి, బొబ్బేపల్లి అంకయ్య, దాసరి శ్రీనివాసులు, మారుబోయిన వెంకటరమణయ్య, షేక్ మౌలాలి, మైపాటి రవి, దాసరి రామకృష్ణ, నెట్టాంబాక రాంమోహన్, గోలి రాము, మారుబోయిన జయరామయ్య, తంబి రామయ్య, పర్వతాల రమణయ్య, పర్వతాల శివయ్య, ఆలపాక వెంకయ్య, నాగరాజు, పర్వతాల ప్రసాద్, పల్లాల రవీంద్ర, మేకల శివ, ఆరెద్దుల శీను పాల్గొన్నారు.

ప్రతి రైతు ఈక్రాపు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :మండలంలోని మోపాడు, మాచ వరం గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో ,, పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వి రాము మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మరియు అనుబంధ సాఖలన్నింటిని ఒకే చోటికి తీసుకొచ్చి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం అని తెలియజేసారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు పి.అనసూయ మాట్లాడుతూ పి ఎ సి ఎస్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను బలోపేతం చేసేందుకు రాబోయే రోజుల్లో గ్రామాలలో ఎరువులను సరఫరా చేస్తారని తెలియజేసారు, పంట వేసిన ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఈ పంట ద్వారా పంట నమోదు చేసుకోవాలని కోరారు. కందుకూరు ఉద్యానవన శాఖ అధికారి పి బ్రహ్మ సాయి మాట్లాడుతూ ఉద్యాన శాఖలో వున్న పథకాలు, 50 శాతం రాయితీతో యంత్ర పరికరాలు గురించి వివరించారు, మాచవరం పశు వైద్యాధికారి డాక్టర్ ఈ.చెన్నకేశవలు మాట్లాడుతూ గొర్రెలు మేకలు పోషకులకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ క్రింద 1నుండి 4కోట్లు వరకు 50 శాతం రాయితీతో అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-ముత్తుకూరు : రైతులు తాము సాగు చేసే వ్యవసాయం పంటలకు తక్కువగా ఖర్చుపెట్టి అధిక దిగుబడులు సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని మామిడిపూడి గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు ఏ విధంగా సాధించాలి అనే అంశంపై ఆమె రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే మట్టి నమూనాలను ఏ విధంగా సేకరించాలి. సేకరించాక వాటి రిపోర్టును రైతులకు వ్యవసాయ అధికారులు ఇచ్చి తగు సూచనలు సలహాలు ఇవ్వడం భూమిలో ఏ ఏ రసాయనాలు ఏ ఏ శాతంలో ఉన్నాయి అందులో అధిక శాతం ఉన్న ఎరువులను తగ్గించి తక్కువ శాతం కలిగిన పోషకాహారం రసాయనాలు పంటలకు వాడాల్సి ఉంటుందన్నారు.ఈకార్యక్రమానికి జిల్లా వ్యవసాయాధికారి పి సత్యవాణి ఎడిఎ శేషగిరి, ఇందుకూరుపేట ఎడిఎ రాజ్ కుమార్ కెవికె శాస్త్రవేత్త విజయకుమార్ నాయక్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో రైతులు ఎరువులను మట్టినమూనా పరిక్ష ఫలితాలనుబట్టి, నేలస్వభావాన్ని బట్టి తగు మోతాదులో వాడవలసి వుంటుందని తెలియజేసారు. అదేవిదంగా పొలంపిలుస్తోంది కార్యక్రమంలో శాస్త్రవేత్తలు అందుబాటులో వుంటారు కావున వారియొక్క సలహాలు సూచనలతో తక్కువ పెట్టుబడితో అధికదిగుబడులు పొందవలసినదిగా తెలియజేసారు. ఈ కార్యక్రమానికి వెల్లపాళెం సుబ్రహ్మణ్యం రెడ్డి, మాచి రెడ్డి శ్రీధర్ రెడ్డి చిల్లకురు శ్రీనివాసులు రెడ్డి, దువ్వూరు హరిరెడ్డి, ఇతర రైతు సోదరులు విఏఏ శ్రీనివాసులు పాల్గొన్నారు.